క్లుప్తంగా

నాచుగుంటలో పొలంబడి



పొలంబడిలో సూచనలు ఇస్తున్న ఏరువాక శాస్త్రవేత్త డా. టి.సుజాత

ఉంగుటూరు: రైతులు శాస్త్రవేత్తల సలహాలు పాటించడం ద్వారా ఆకుముడత నల్లి నివారించవచ్చని ఏరువాక శాస్త్రవేత్త డా. కె ఫణికుమార్ తెలిపారు. శుక్రవారం ఉంగుటూరు మండలం నాచుగుంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. పురుగులు, తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ డా. టిసుజాత మాట్లాడుతూ వరి రకాలు, చౌడు భూములు, కలుపునివారణ, యాజమాన్య పద్ధతులు మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బాలిన వెంకటేష్, వి ఎ ఎ రాజు,రైతులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు రావాలని ఎంపీ శ్రీధర్‌కు ఆహ్వానం



ఎంపీ కోటగిరి శ్రీధర్‌తో చింతలపూడి నాయకులు

దెందులూరు: చింతలపూడి గ్రామంలో తాండ్ర పాపారాయుడు విగ్రహావిష్కరణకు ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను ఆహ్వానిస్తూ నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీ కార్యాలయంలో డోకల రాము, ఆర్నేపల్లి అప్పారావు, వంగపండు వివేకానంద తదితరులు ఎంపీను కలిశారు. విగ్రహావిష్కరణకు తప్పనిసరిగా హాజరవుతానని ఎంపీ నాయకులకు తెలిపారు.

ఘనంగా మేరీమాత పండుగ



దెందులూరులో ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

దెందులూరు: మేరిమాత బాటలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన, సత్ప్రవర్తన, క్రమశిక్షణతో ఆధ్యాత్మిక జీవనం కొనసాగించాలని సెయింట్ మెరిస్ యూపీ పాఠశాల సిస్టర్లు టీనా మరియా, శాంట, విస్సీల్లీ అన్నారు. శుక్రవారం మండలంలో గ్రామగ్రామాన చర్చిలు, టవర్లు, పాఠశాలలు, కూడళ్ల వద్ద మేరి మాత పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మేరిమాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ



మేధినరావుపాలెంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తున్న దృశ్యం

దెందులూరు: వైఎస్సార్ సంపూర్ణ పోషణ బాలింతలు, గర్భిణులకు వరమని మేధినరావు పాలెం సర్పంచ్ ఎం.దుర్గాకుమారి రాజు అన్నారు. శుక్రవారం గ్రామంలో గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ రేషన్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు.

‘ఆడుదాం ఆంధ్ర’ను విజయవంతం చేయాలి



భీమడోలు ఎంఆర్సీలో వివిధ పాఠశాలల పీడీలతో సమీక్షిస్తున్న ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, ఎంఈవో ఈదుపల్లి శ్రీనివాసరావులు



పీడీలు, పీఈటీల సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీఓ ఏబీపీవీ లక్ష్మి

భీమడోలు: గ్రామీణ ప్రాంతాల్లోని ఉత్తమ క్రీడాకారులను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భీమడోలు ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి అన్నారు. భీమడోలు ఎంఆర్సీలో అక్టోబర్ 2వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆడదాం ఆంధ్ర కార్యక్రమంపై వివిధ ఉన్నత పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లతో శుక్రవారం ఆమె సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ యువకుల్లో క్రీడా నైపుణ్యాలను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల వారీగా ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బాడ్మింటన్, క్రికెట్ పోటీలను నిర్వహిస్తామన్నారు. మండలంలోని భీమడోలు, గుండుగొలను, పూళ్ల, ఆగడాలలంక సచివాలయాల పరిధిలోని గ్రామాల్లోని క్రీడాకారులకు అక్టోబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పోటీలను నిర్వహించి విజేతలను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. వారికి 10వ తేదీ నుంచి 21వ తేదీ వరకు మండల స్థాయిలోను, 22వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో, 28వ తేదీ నుంచి నవంబర్ 3వ తేదీ వరకు జిల్లా స్థాయిలోను, నవంబర్ 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సచివాలయాల వారీగా పోటీల్లో పాల్గొనే యువతీ యువకుల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనే విధంగా తమ వంతు కృషి చేయాలన్నారు. విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆడదాం ఆంధ్ర మండల కోఆర్డినేటర్ వి.వెంకటేశ్వరరావు, పీడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘ఆడుదాం ఆంధ్రా’ను విజయవంతం చేయాలి

దెందులూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించి అమలు చేస్తున్న ‘ఆడుదాం ఆంధ్రా’ కార్యక్రమం నూరు శాతం విజయవంతం కావాలని ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు, వీఆర్ఓలు, కార్యదర్శులు సమన్వయంతో కృషి చేయాలని డీఎల్‌పీఓ ఏబీపీవీ లక్ష్మి కోరారు. శుక్రవారం దెందులూరు ఎంపీడీఓ కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారి ఏవీఎస్వీ ప్రసాద్ అధ్యక్షతన ‘ఆడుదాం ఆంధ్రా’ మండల స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో ఎంఈఓ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ సచివాలయ పరిధిలోని క్రికెట్ బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ ఆటలకు సంబంధించి 15 సంవత్సరాలు పైబడిన స్త్రీ, పురుషులను గుర్తించి వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలను పంచాయతీ కార్యదర్శులు ఎంఈఓకు తెలియచేయాలన్నారు. తహసీల్దార్ నాంచారయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నూరు శాతం విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందన్నారు. సమావేశంలో మండలస్థాయి స్పోర్ట్స్ కార్యదర్శి జక్కుల సురేష్, ఏఓ భీమరాజు, ఏఈ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల సేవలు భేష్



గణపవరం పంచాయతీ వద్ద సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న త్రిసభ్యకమిటి సభ్యులు

గణపవరం: రాష్ట్రంలో విప్లవాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సత్వర సేవలు, పారదర్శకంగా అందుతున్నాయని, ఇలాంటి వ్యవస్థ దేశంలో మరే రాష్ట్రంలోనూ లేదని రాష్ట్ర సచివాలయాల సమన్వయకర్త ఎం.బాలాజీ అన్నారు. ఈ వ్యవస్థ అందిస్తున్న సేవలకు ఐఎస్ఓ గుర్తింపు తప్పకుండా వస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన కేరళకు చెందిన ఈశ్వరన్, త్రిశూర్, రషీద్‌లతో కూడిన సభ్యుల బృందంతో కలసి గణపవరం మండలంలో సచివాలయ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, సచివాలయాలలో మౌలిక వసతులు తదితర విషయాలపై పరిశీలన చేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో 13,320 గ్రామ సచివాలయాలు ఉండగా జిల్లాకు రెండు చొప్పున 55 గ్రామ సచివాలయాలను మొదటి దశగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. గణపవరంలో సచివాలయ సిబ్బంది పనితీరు, మౌలిక వసతులు చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి.ఆర్.ప్రసాద్, ఎంపీడీవో జ్యోతిర్మయి, డీఎల్‌పీవో కొండలరావు, సర్పంచ్ మూర అలంకారం, ఉపసర్పంచ్ దండు రాము తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



ఉపాధ్యాయులకు క్రీడా పరికరాల కిట్లను పంపిణీ చేస్తున్న అధికారులు

భీమడోలు: విద్యార్థి దశ నుంచి చిన్నారులు ఆటల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని భీమడోలు ఎంపీడీవో సీహెచ్ పద్మావతి దేవి, ఎంఈవో ఈదుపల్లి శ్రీనివాసరావులు అన్నారు. భీమడోలు ఎంఆర్సీ వద్ద శుక్రవారం సమగ్రాశిక్షాభియాన్ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ఎక్స్‌ఎల్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రాథమిక పాఠశాలలకు 9 రకాల ఆట వస్తువులు, యూపీ పాఠశాలలకు 14 రకాలు, ఉన్నత పాఠశాలలకు 17 రకాల ఆట వస్తువులు కలిగిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ఆట పాటల్లో శిక్షణ పొందితే ఉత్తమ క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మండే సుధాకర్, సీఆర్ఎంటీ సత్యప్రసాద్, రమణ, పీడీలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం పి.సురేష్‌కుమార్

భీమడోలు: జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా గ్రామ సంఘాల ప్రతినిధులు తమ వంతు కృషి చేయాలని భీమడోలు ఏపీఎం పి.సురేష్‌కుమార్ అన్నారు. భీమడోలులో వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డ్వాక్రా సంఘాల బలోపితం, సంస్థాగత నిర్మాణం, బ్యాంకు లింకేజి రుణాలు, రికవరీలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఏపీవో పి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సొంతింటి కలను సాకారం చేసేందుకు పేదలందరికీ ఇంటి స్థలాలను అందించిందన్నారు. వాటిలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టుకునేందుకు ప్రభుత్వం రూ.1.80లక్షలు అందిస్తుందన్నారు. అదే విధంగా బ్యాంకర్లు డ్వాక్రా మహిళలకు అర్హత ఆధారంగా రూ.35వేల నుంచి రూ.50వేల వరకు పావలా వడ్డీకే అందిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రంగమ్మ, వరలక్ష్మీ, సీతారామమ్మ, కృష్ణకుమారి, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వేళంగిణి మాత ఉత్సవాల్లో ఆధ్యాత్మిక శోభ



ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ఏలూరు పీఠం వికార్ జనరల్ డాక్టర్ పి.బాల, ఫాదర్లు

దెందులూరు: వేగవరంలోని ఆర్‌సీఎం చర్చిలో వేళంగిణి మాత ఉత్సవాల్లో చివరి రోజు ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. పారిస్ క్రిస్ట్ ఫాదర్ మోజెస్ ఆధ్వర్యంలో ఉత్సవాలు చివరి రోజు వైభవంగా నిర్వహించారు. తొలుత ఏలూరు పీఠం వికార్‌జనరల్ డాక్టర్ పీ.బాల, ఫాదర్లు గాబ్రియేలు, ప్రభుదాసు తదితరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంఘస్తులను, సంఘపెద్దలను, ఉపదేశీయులను, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం ఘనంగా వేళంగిణి మాత ఉత్సవాలు నిర్వహించి సువార్తను క్షేత్రస్థాయిలో విస్తరింపచేస్తున్నందుకు ఫాదర్ మోజెస్‌ను అభినందించారు.

పోతునూరులో నకిలీ పట్టాపై నివేదిక

దెందులూరు: పోతునూరు గ్రామంలో అడారి కనక విజయలక్ష్మి వద్ద ఉన్న పట్టా నకిలీ పట్టా అని ఆ పట్టాను దెందులూరు తహసీల్దార్ కార్యాలయం ఇవ్వలేదని దెందులూరు తహసీల్దార్ ఎస్వీ నాంచారయ్య జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా నివేదిక అందజేశారు. పోతునూరు గ్రామానికి చెందిన బాపూజీ, కోటేశ్వరరావులు కలెక్టర్ స్పందన, రాష్ట్ర ముఖ్యమంత్రికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వారి కార్యాలయాల ఆదేశాల మేరకు దెందులూరు తహసీల్దార్‌నాంచారయ్య క్షేత్రస్థాయి విచారణ చేసి విజయలక్ష్మి పట్టా ఫేక్ పట్టా అని ఆ పట్టా దెందులూరు తహసీల్దార్ కార్యాలయం ఇవ్వలేదని కలెక్టర్‌కు నివేదిక ఇవ్వడం, ఏలూరు ఆర్‌డీఓ, డీఆర్ఓ,జాయింట్ కలెక్టర్, కలెక్టర్ ఏఓ ఆ నివేదిక పరిశీలించారు. ఈ-ఫైలింగ్ విధానంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పట్టా రద్దు చేసి చర్యలు తీసుకోవాలని ఏలూరు ఆర్‌డీఓను లిఖితపూర్వకంగా ఆదేశించారు. అయితే పోతునూరులో అడారి కనక విజయలక్ష్మి పట్టా నకిలీ పట్టా అని ఆర్‌డీఓ కిశోర్ శుక్రవారం ధ్రువీకరించారు.

జగనన్న భూ సర్వేతో ఎంతో మేలు



కోడూరుపాడులో సర్వేపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

భీమడోలు: వైఎస్సార్ జగనన్న భూహక్కు, భూ రక్ష పథకంలో రీసర్వే ద్వారా ఏళ్ల నాటి సమస్యలన్నీ పరిష్కారమవుతాయని కోడూరుపాడు, దుద్దేపూడి సర్పంచ్‌లు మానుకొండ నాగేశ్వరరావు, నీలం శ్రీనివాసరావులు అన్నారు. కోడూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జిల్లా శిక్షణ కేంద్రం నుంచి వచ్చిన సచివాలయ గ్రామకార్యదర్శులకు రెండో విడత వైఎస్సార్ జగనన్న భూహక్కు, భూరక్ష పథకపు సర్వేపై రెండో రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శుక్రవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సర్పంచ్ మానుకొండ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మండల కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎంపీడీవో పద్మావతిదేవిలు పాల్గొని వారికి అవగాహన కల్పించారు. గ్రామాల్లో దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం గ్రామంలోని సర్వే చేసే తరుణంలో తీసుకోవాల్సిన మెలకువలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నారాయణపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి వై వి లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం ఉంగుటూరు మండలం నారాయణపురంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మలేరియా , డెంగీ వ్యాధుల నుంచి రక్షణ పొందాలని కోరారు. ఎంఎల్‌పిహెచ్ సంధ్య, రాధారాణి, ఆర్పీ సారధి పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతతోనే దేశాభివృద్ధి



గణపవరంలో అక్షరాశ్యతపై ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

గణపవరం: కుల, మత, ప్రాంతం, లింగభేదం లేకుండా ప్రజలంతా అక్షరాస్యులైతేనే దేశం అభివృద్ధి చెందుతుందని గణపవరం డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ అక్షరాశ్యత దినోత్సవం సందర్భంగా డిగ్రీ కాలేజి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అక్షరాశ్యత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు స్వరూపరాణి, జి.వెంకట్రావు, వెంకటరమణ, శ్రీనివాసరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఉంగుటూరు : పిల్లల చదువుపై తల్లితండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని నారాయణపురం మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి .శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నారాయణపురం కళాశాలలో తల్లితండ్రుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 16 నుంచి నిర్వహించే త్రైమాసిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని, తల్లితండ్రులు ఇంటివద్ద శ్రద్ధ వహించి పిల్లలను బాగా చదివించాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం

గణపవరం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని, ఈపథకాన్ని వినియోగించుకుని అందరూ ఆరోగ్య వంతులుగా ఉండాలని గణపవరం ఎంపీడీవో జ్యోతిర్మయి అన్నారు. శుక్రవారం గణపవరం మండల కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై గణపవరం, పిప్పర పీహెచ్‌సీ వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, సిహెచ్‌వోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ప్రతి సచివాలయం పరిధిలో ఇంటింట సర్వే చేసి, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారిని గ్రామంలో నిర్వహించే మెగా హెల్త్‌క్యాంపుకు తీసుకు రావాలని సూచించారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం విధివిధానాలు వివరించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు పులపర్తి సంతోష్, కిరణ్మయి, ప్రియాంక, సీహెచ్‌వో జాలాది విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

తుది దశ ఎస్సై పరీక్షకు 2,174 మంది ఎంపిక

ఏలూరు టౌన్: ఏలూరు రేంజ్ పరిధిలో ఎస్సై పోస్టుల నియామకాలకు సంబంధించి దేహదారుఢ్య పరీక్షలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్టు ఏలూ రు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్ కుమార్ తెలిపారు. ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఎస్సై పోస్టుల నియామకాలకు సంబంధించి ఆగస్టు 25 నుంచి నేటి వరకు అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు ఫిజికల్ పరీక్షలకు 3,579 మంది పురుష అభ్యర్థులు వివిధ పోటీలకు హాజరుకాగా వారిలో సత్తా చాటిన 2,174 పురుష అభ్యర్థులు తుది దశ పరీక్షలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎస్సై పోస్టుల ఎంపికలు నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నామని, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని వివరించారు. దేహదారుఢ్య పరీక్షలను కృష్ణా జిల్లా ఎస్పీ పి.జాషువా, ఏలూరు జిల్లా ఏఎస్పీ ఎంజేవీ భాస్కర్, డీఎస్పీలు కె.ప్రభాకర్‌రావు, జీవీఎస్ పైడేశ్వరరావు వెంకటేశ్వరరావు, ఆర్ఐ పవన్‌కుమార్, కృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతికి తీవ్ర గాయాలు

పెదపాడు: రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలకు కారణమైన వ్యక్తిపై పెదపాడు పోలీసులు నమోదు చేశారు. మండలంలోని అందేఖాన్ చెరువు వద్ద గురువారం సాయంత్రం ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీకొనడంతో ఐపీడీఎస్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న రూప తలకు తీవ్ర గాయమైంది. దీంతో చికిత్స నిమిత్తం ఏలూరు తరలించగా ఉన్నత వైద్య పరీక్షల నిమిత్తం విజయవాడకు తరలించారు. ఆసుపత్రి వర్గాల సమాచారం మేరకు పెదపాడు ఎస్సై కృష్ణ చల్లా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఏలూరులో ‘పాడనా తీయగా’

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక ఎస్‌పీఎస్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో వైఎంహెచ్ హాలులో శనివారం సాయంత్రం 5 గంటల నుంచి పాడనా తీయగా ప్రత్యక్ష సంగీత కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అకాడమీ ప్రిన్సిపాల్ ఎస్‌పీఎస్ వాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహిక గాయనీ గాయకులను ప్రోత్సహించే నిమిత్తం పాడనా తీయగా కార్యక్రమాన్ని తలపెట్టామని, ఎంపిక చేసిన 15 మందితో నిర్వహించే ఈ కార్యక్రమం యూట్యూబ్‌లో ప్రసారమవుతుందని పేర్కొన్నారు. తద్వారా కొందరికి టీవీ, సినీ అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



బాలాజీ మృతదేహం

పెదవేగి: పామాయిల్ గెలలు కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ రైతు మృతి చెందాడు. వివరాల ప్రకారం మండలంలోని కూచింపూడికి చెందిన వేశం బాలాజీ తనకు ఉన్న ఆయిల్ పామ్ తోటలో శుక్రవారం సాయంత్రం పామాయిల్ గెలలు కోస్తున్నాడు. ఈ నేపథ్యంలో అల్యూమినియమ్ పైపుతో ఎత్తుగా ఉన్న చెట్టు నుంచి గెలలను కోస్తుండగా ప్రమాదవశాత్తు, పైపు తోట మధ్య నుంచి వెళ్తున్న హెచ్‌టీ విద్యుత్ లైనును తాకడంతో విద్యుత్ షాక్‌కు గురైన బాలాజీ(32) అక్కడకక్కడే మృతి చెందాడు. మృతుడు బాలాజీకి భార్య వరలక్ష్మి, తొమ్మిదో తరగతి చదువుతున్న కుమారుడు ఉన్నారు. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పెదవేగి ఎస్సై ఎం.లక్ష్మణ్ తెలిపారు.

పేకాడుతున్న ఐదుగురి అరెస్ట్

పెదవేగి: మండలంలోని కొప్పాక గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి పేకాడుతున్న ఐదుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకున్నారు. పెదవేగి ఎస్సై ఎం.లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రాకం ఎస్ఈబీ సీఐ ధనరాజుకు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. అరెస్ట్ చేసిన వారి వద్ద నుంచి రూ.17,240 నగదు స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

బహిరంగ వేలం ప్రకటన

ది.బాదంపూడి విశాల సహకార పరపతి సంఘం, లి.నెం.2207 – బాదంపూడి

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, ఉంగుటూరు మండలం, బాదంపూడి గ్రామములో గల బాదంపూడి విశాల సహకార పరపతి సంఘ ఆఫీసు భవనము నందు ఈ దిగువ తెలిపిన బకాయి బాకీదారులు సదరు సంఘములో ఋణము తీసుకొని తిరిగి చెల్లించక పోవుటవలన మీరు సంఘమునకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులను డిప్యూటి రిజిస్ట్రార్/ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటి. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఏలూరు వారి ఉత్తర్వులు ప్రకారము ది.13-09-2023, బుధవారము జిల్లా సహకార కేంద్ర బ్యాంకు తాడేపల్లిగూడెం మెయిన్‌బ్రాంచి సేల్ ఆఫీసర్ వారిచే బాదంపూడి పి.ఎ.సి.ఎస్.ఆఫీసు భవనము నందు బహిరంగముగా వేలము వేయబడును. కావున ఆసక్తి కలవారు వేలము పాటలో పాల్గొనవచ్చును.

వ. నెం.	ఇ.పి. నెం.	బాకీదారుని పేరు	ఆస్తి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం (యం.సెం)	సరిహద్దులు	చెల్లించవలసిన మొత్తం రూపాయలు	వేలం తేది, సమయము
1.	2418/ 22-23	నల్లూరి శ్రీదేవి భర్త శ్రీనివాసరావు బాదంపూడి	బాదంపూడి	ఆర్.ఎస్.నెం. 29/5 402/2 434/5	య.3-51 సెంట్లు	కలవు	రూ.15,75,352/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.13-09-2023 సమయం : 11.00లకు బాదంపూడి విశాల సహకార పరపతి సంఘం నందు
2.	3620/ 22-23	మెదవంతల వెంకటేశ్వర్లు తండ్రి : రత్తయ్య యల్లమిల్లి	యల్లమిల్లి	180/1 180/2	య.0-88	కలవు	రూ.1,70,536/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.13-09-2023 సమయం : 11.30లకు బాదంపూడి విశాల సహకార పరపతి సంఘం నందు
3.	3627/ 22-23	సీలపాల నాగేశ్వరరావు తండ్రి :కృష్ణయ్య అనే మునలయ్య యల్లమిల్లి	యల్లమిల్లి	23/8 29/2	య.0-40 య.0-49	కలవు	రూ.2,88,906/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.13-09-2023 సమయం : 12.30లకు బాదంపూడి విశాల సహకార పరపతి సంఘం నందు
4.	3636/ 22-23	పులపాక రామలక్ష్మీ భర్త :మునలయ్య యల్లమిల్లి	యల్లమిల్లి	65/1ఎ 180/2	య.1-56 య.0-31 1/2	కలవు	రూ.5,67,998/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.13-09-2023 సమయం : 1.00లకు బాదంపూడి విశాల సహకార పరపతి సంఘం నందు
5.	3615/ 22-23	దూలపల్లి సీతారామలక్ష్మీ భర్త : చిన్నబబ్బులు బాదంపూడి	కడియద్ద	747/2 748/1	య.1-00	కలవు	రూ.2,60,243/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.13-09-2023 సమయం : 3.00లకు బాదంపూడి విశాల సహకార పరపతి సంఘం నందు
6.	3618/ 22-23	గొనమ్మారి దానయ్య తండ్రి : సామేలు యల్లమిల్లి	యల్లమిల్లి	23/2ఎ 23/2బి 174/4ఎ 174/4బి	య.1-25	కలవు	రూ.3,56,111/- (+) తదుపరి వాయిదాలు (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	తేది.13-09-2023 సమయం : 3.30లకు బాదంపూడి విశాల సహకార పరపతి సంఘం నందు

సూచనలు :1. వేలములో పాల్గొనదలచిన వారు వేలము అధికారి వద్ద రూ.10,000/- లు ధరావత్తు చెల్లించి పాల్గొనవలెను. పాన్‌కార్డు మరియు ఆధార్ కార్డు తప్పని సరిగా తీసుకురావలెను. 2. వేలము పాట అయిన వెంటనే హెచ్చు పాటదారులకు వేలము ఖరారు చేయబడును. 3. సదరు పాట సొమ్ములో 15శాతం వాటా వేలం పూర్తి అయిన వెంటనే చెల్లించవలెను. సొమ్మును వేలము జరిగిన 15 రోజులలో పూర్తిగా చెల్లించవలెను. 4. డిప్యూటీ రిజిస్ట్రార్/ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ డి.సి.సి.బ్యాంకు ఏలూరు నుండి క్రియదస్తావేజును సొంత ఖర్చులపై రిజిస్ట్రేషన్ చేయించుకొనవలెను. 5. వేలము పాట ఏ కారణము చూపకనే రద్దు పరుచుటకుగాని వాయిదా వేయుటకుగాని సేల్ ఆఫీసర్ వారికి సర్వహక్కులు ఉన్నవి. 6. వేలమునకు సంబంధించిన వివరములు సేల్ ఆఫీసర్ ద్వారా గాని బాదంపూడి విశాల సహకార పరపతి సంఘం సెక్రటరీ వారి ద్వారా తెలుసుకొనవలెను. 7. పాటదారులు ఎవరు హాజరుకాని యెడల సదరు వేలం వేయు ఆస్తులు సంఘమునకు దాఖలు చేయబడును. 8. బాకీ దారులు తనఖా పెట్టబడిన పై స్థిరాస్తిపై మరి ఏయితర బకాయిలు ఉన్నను పాట సొమ్ము నుండి వసూలు చేయబడును.

బాదంపూడి విశాల సహకార పరపతి సంఘం సీ.ఇ.ఓ.

సం/- వెలగల నర్సిరెడ్డి
సేల్ ఆఫీసర్, డి.సి.సి.బి. తాడేపల్లిగూడెం